## తమ హక్కులు చట్టాలపై గర్జించిన ఆదివాసీలు



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
మంగళవారం 21 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- అర్హులెవరు ఆందోళన పడవద్దు
- సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేలో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటికి మిగతా 2లో..



## మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

4



## రాజీవ్ స్వగృహ ఇళ్లను పేదలకు ఇవ్వండి:సిపిఐ

2



## విద్యుత్ ఆర్టిజన్ల జేపీసీ దీక్షలు ప్రారంభం

- ప్రారంభించిన ఎస్ కే అన్వర్, ఎం.ప్రసాద్ 5





## రైతు సంక్షేమమే మాకు ముఖ్యం

తెలంగాణ సీడ్స్ అధినేత జి.నాగరాజు 3

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా, తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు, దీంతో ఇబ్బందిగా ఉందని, రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మత్కేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371, 383, 386/ఇ, 387/ఇ2, 388/ఇ2, 293/ఏ, 297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు. వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ, తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని, విచారించి న్యాయం చేయాలని కోరగా, కల్లూరు ఆర్డీవోకు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత, తాను దివ్యాంగురాలినని, తనకు రేషన్ కార్డ్, పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ, తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని, తనను చూడకుండా గెంటి వేశారని, తన పొలం, తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె. రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు, కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు, అవుట్ సోర్సింగ్‌లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత, తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం. 241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి, కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు...

(మొదటిపేజీ తరువాయి..)

సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వేకు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి





దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాథమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రాజీవ్ స్వగృహ ఇళ్లను పేదలకు ఇవ్వండి:సిపిఐ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధ చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం పేదల కళను సాకారం చేయటం కోసం కట్టుబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిదిలఅవస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండ గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెల్లాట%శీ% జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబలు తలదచుకొనే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్వలను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతె సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హేచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం



కట్టించింది కాబట్టి ఇప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు ముఖ్యమంత్రి %ఎం% రాజశేఖర్రెడ్డి ఆశయాలను సాధించటం కోసం జిల్లా మంత్రులు కృషి చెయ్యలని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పేదలకు తలదచుకునే అవకాశం ఇవ్వాలని సాంబాశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్, జాలా నర్సింహారావ్, ఎండీ రెహమాన్, శేఖర్నాయక్, చానా, మొహమ్మద్ రఫీ, ఎండీ అదిల్, ఎండీ అతిక్ తదితరులు పాల్గున్నారు.

# రైతు సంక్షేమమే మాకు ముఖ్యం

## తెలంగాణ సీడ్స్ అధినేత జి.నాగరాజు

**సూర్యాపేట బ్యూరో, కెరటం న్యూస్**

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి రైతులకు నమ్మకమైన దిగుబడులు సాధించేలా కృషిచేసి అన్నదాతల అభివృద్ధి మా లక్ష్యం అని ఖమ్మంలోని తెలంగాణ సీడ్స్ పెస్టిసైడ్స్ అధినేత జి నాగరాజు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా... మోతే మండలం... రాయపాడు గ్రామంలో... నవధాన్య సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి సహస్ర అనే హైబ్రిడ్ మిర్చి క్షేత్ర పర్యటన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నవధాన్య సీడ్స్ సంస్థ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు... తెలంగాణ సీడ్స్ అధినేత జి నాగరాజు... ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం లోని తెలంగాణ సీడ్స్, పెస్టిసైడ్స్ ఆధ్వర్యంలో రైతులకు













వివిధ రకాల బ్రాండెడ్ హైబ్రిడ్ మిర్చి విత్తనాలు అందుబాటులో ఉన్నాయ ని వారు తెలిపారు. సూర్యాపేట జిల్లా మోతి మండలం రాయపాడు గ్రామంలో వెలుగు శీను, రాములమ్మ దంపతులు సాగు చేసిన మిర్చి తోట సహస్త్ర 1113 క్షేత్ర ప్రదర్శనలో సుమారు 600 మంది రైతులు పాల్గొన్నారు. కంపెనీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, వివిధ మండలాల నుంచి రైతులు పాల్గొన్నారు. కోటా రామిరెడ్డి, సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి, పగిళ్ల మల్సూరు, బాల సీతారాములు, కేతిరెడ్డి శీను, వెలుగు వెంకన్న, గుగులోతు రమేష్, బిక్షం, వాసం మల్లయ్య, సనుగొండ రమేష్, ధరావత్ సంతోషం, పడగ లింగయ్య, తెలంగాణ సీడ్స్ ప్రతినిధులు వినోదు, పవన్, వీర, వినోదు, గణేష్ పాల్గొన్నారు.

**రైతు దంపతులకు సత్కారం....**

సోమవారం సూర్యాపేట జిల్లా మోతె మండలం రాయగూడెంలో జరిగిన సహస్ర మిర్చి విత్తన ప్రదర్శన క్షేత్రంలో ఆ విత్తనాలు సాగుచేసిన రైతు దంపతులు వెలుగు శ్రీను, రాములమ్మకు నవధాన్య సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, ఖమ్మంలోని తెలంగాణ సీడ్స్ అధినేత గూడెపు నాగరాజు, పలువురు పెద్ద రైతుల సమక్షంలో రైతు దంపతులకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా రైతు దంపతులు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ సీడ్స్ దుకాణం నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తున్నామని నాణ్యమైన విత్తనాలతో మాకు మంచి దిగుబడును లభించాయని వారు తెలిపారు. నమ్మకమైన వ్యాపారంతో సంస్థ నిర్వాహకులు గూడెపు నాగరాజు రైతులకు అవసరమైన బ్రాండెడ్ హైబ్రిడ్ విత్తనాలు అందిస్తున్నారని వారు తెలిపారు.



**కెరటం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ**

సూర్యాపేట జిల్లా మోతే మండలంలో జరిగిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో నూతన సంవత్సర శు భాకాంక్షలతొ వెలువడిన కెరటం న్యూస్ డిజిటల్ దినపత్రిక, ఛానల్ కు చెందిన క్యాలెండర్ ను నవధాన్య సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆర్ఎం శ్రీనివాస్ మరియు తెలంగాణ సీడ్స్ అధినేత గూడెపు నాగరాజు రైతులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తూ రైతులకు ఏ విత్తనాలు అవసరమో వారికి అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్న కెరటం న్యూస్ ఛానల్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు సైతం రైతన్నలకు అందుబాటులో ఉండటం గొప్ప విషయం అన్నారు. రైతులకు ఆత్మీయ నేస్తంగా ఉంటున్న కెరటం న్యూస్ ఛానల్ జర్నలిస్టులకు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరింతగా కెరటం న్యూస్ ఛానల్ అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కెరటం న్యూస్ ఛానల్ దినపత్రిక క్యాలెండర్ ను రైతులు అందరికీ అందించారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన మండలాల నుండి తరలివచ్చిన రైతులకు భోజనం ఏర్పాటు చేశారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు ఘన నివాళులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరం, బ్యాంక్ కాలనీ వాస్తవ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఎంపీ, నామ నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నర్సయ్య ఇటీవల మరణించిన విషయం విధితమే కాగా ఆయన దశ దిన కర్మ సోమవారం నాడు ఖమ్మం లోని ఒక ప్రైవేట్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు తో పాటు వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఘన నివాళు లు అర్పించారు. మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య వారి కుమారుడు తరుణ్, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను,రవి మరో సోదరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులుతో పాటు వెంకట నర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావులు వెంకట నర్సయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సినీ నటుడు తొట్టెంపూడి వేణు, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్



ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, నల్లమల వేంకటేశ్వరరావు, మాజీ మహిళా కార్పొరేషన్ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీను, డిసిసిబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామూర్తి, తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కార్పోరేటర్లు కర్నాటి కృష్ణ, దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కల్లూరు మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్, ఎన్ రవి, మధిర బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్, కొఠారి రాఘవరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, వంకాయలపాటి లచ్చయ్య, మంకెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, అశ్వారావుపేట మండలం నుండి కాసాని చంద్రమోహన్, మట్టూరి మోహన్, మాజీ ఎంపీపీ జల్లెపల్లి శ్రీరామ్ మూర్తి, చంద్రుగొండ మండలం నుండి సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు, ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మోరంపూడి ప్రసాద్ రావు, గోడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, బత్తుల శ్రీను,చుంచు విజయ్, టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జునపు శ్రీను, మల్లెం పాటి అప్పారావు, కర్నాటి అశ్వినీ, నలమల రంజిత్, రాజేశ్వరి, మోతుకూరి శ్రీను, సామినేని సతీష్, శేషగిరిరావు, వాకదాని కోటేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ తల్లిదండ్రులను పరామర్శించిన ఆర్జేసి కృష్ణ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఇటీవల రాజీవ్ గృహ ప్రాంతంలో మరణించిన ఎస్.బి. ఐ.టి. కళాశాల పూర్వ విద్యార్థి పందెపు సంజయ్ తల్లిదండ్రుల ను ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ సోమవారం పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన పై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు.తాను కూడా ఈ విషయమై అధికారుల తో మాట్లాడుతానని తెలిపారు.భవిష్యత్ లో తాము కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు కొత్తా సీతారాములు, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యకు చేయూత ఆదర్శం: ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని దానవాయిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల విద్యార్థులను కోరారు. పి. వి. నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థిని మిద్దెపాక హారిక కు పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత ను సోమవారం నాడు దానవాయిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో అందించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ విజయదుర్గ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకొని చదివి ప్రయోజకులు కావాలని కోరారు. పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్మన్ పరిశపుల్లయ్య మాట్లాడుతూ,పేపర్ బాయ్ నుండి సువిశాల భారతదేశానికి రాష్ట్రపతిగా ఎన్నకైన దివంగత రాష్ట్రపతి ఎ. పి. జె. అబ్దులకలాంను ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యార్థులు చదువు కొనసాగించాలని, తద్వారా సమాజానికి సేవచేయాలని కోరారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామానికి చెందిన రాజు, సునీత దంపతుల ఆర్థిక స్థితి హారిక ఉన్నత విద్యకు ఆటంకం కాగూడదని ఆర్థిక చేయూతచేస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ పుల్లయ్య తెలిపారు. పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ నుండి ఇరవైవేల రూపాయల చెక్కు, జ్ఞాపిక ను మిద్దెపాక హారికకు ప్రిన్సిపాల్ విజయదుర్గ, ట్రస్ట్ ఛైర్మన్ పుల్లయ్య కలసి అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షేక్ రేష్మాభాను, రంగారావు, ప్రవీణ, మేఘన, భాస్కరరావు, ఎల్లయ్య, సురేష్, పరమేష్, భాగ్యజ్యోతి, రమేష్,విద్యార్థిని తండ్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మారెడ్డికి బీఆర్ఎస్ నేతల నివాళులు



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య పెద్దఖర్మ కు హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య,కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు. ఈ సందర్భంగా మారెడ్డి వెంకట నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, బాణాల వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు, పెంట్యాల పుల్లయ్య, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలలో ప్రజలు పాల్గొనాలి

- దుమ్ముగూడెం తాసిల్దార్ ఎం అశోక్ కుమార్

దుమ్ముగూడెం కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయబోయే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అర్హుల జాబితా పై దుమ్ముగూడెం మండలంలో జనవరి 21. వ తేదీ నుండి 24 వ తేది వరకు గ్రామపంచాయతీలు వారిగా గ్రామసభలు నిర్వహించినట్లు. అర్హులైన వారి జాబితా పై నిర్వహించనున్న ఈ గ్రామసభలలో మండల ప్రజలు ఆయా గ్రామపంచాయతీల గ్రామసభలలో పాల్గొని. అర్హుల జాబితాలను పరిశీలించుకోవాలని. కొత్తగా రేషన్ కార్డులు కొరకు, రేషన్ కార్డులు కొత్తగా పేర్లను చేర్చడం కోసం దరఖాస్తులు చేసుకునేవారు ఈ సందర్భంగా దరఖాస్తులు చేసుకోవచ్చని దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్గా కర్నాటి కృష్ణ...



- డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా మక్బూల్
- అభినందించిన తాతా మధు, సండ్ర

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ను అభినందించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్పొరేటర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా ఎస్.కె. మక్బూల్కు పార్టీ నియామ కపు లేఖని అందచేశారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణ మాట్లాడుతూ, "మున్సిపల్ కార్పొరేషన్ లో నాకు ఫ్లోర్ లీడర్గా బాధ్యతలు అబ్బ చెప్పిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు. ఈ బాధ్యత ను నిబద్ధతతో నిర్వహిస్తాను. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజల సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, పట్టణ నాయకులు రుద్రగాని ఉపేందర్, మాటేటి నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ ప్రారంభం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఖమ్మంలో సోమవారం మహిళలకు ఉచిత ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా.బి.శ్రీనివాసరావు, డా.ఏ.రాఘవ రెడ్డి, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వెంకయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తమ హక్కులు చట్టాలపై గర్జించిన ఆదివాసీలు

- భద్రాచలం పట్టణంలో భారీ ర్యాలీ
- మహాధర్నా తో ఐటిడిఏ కార్యాలయం ముట్టడి
- ఐటిడిఏ పిఓ రాహుల్ కి అందజేత



**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**

ఆదివాసీల హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్రంలో ఐటీడీఏ(భద్రాచలం,ఉట్నూర్, ఎటర్నగరం) ల ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించగా అందులో భాగంగా భద్రాచలం ఐటిడిఏ ని ముట్టడించారు. దీనికి ముందు భద్రాచలం కేంద్రంలో హనుమాన్ పార్కు( బ్రిడ్జి సెంటర్ )నుంచి భద్రాచలం పట్టణం ప్రధాన సెంటర్ మీదుగా ఐటీడీఏ కార్యాలయం వరకు ఆదివాసీల చిహ్నం ఆకుపచ్చ జండాలతో ఫ్లెక్సీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసి హక్కులు, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని నినాదించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పి ఓ. రాహుల్ కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జీవో ఎంఎస్ నెంబర్ 3 దాని అనుబంధ జి .ఓలను కలిపి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు 100% రిజర్వేషన్ తో ఒక పటిష్ట చట్టం చేయాలని,తెలంగాణ ప్రాంత ఏజెన్సీలో 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టాన్ని ప్రతిష్టంగా అమలుపరుస్తూ సర్వే చేసిన ప్రతి ఆదివాసికి పోడుభూమి హక్కు పత్రం ఇచ్చి ఆదివాసీలను సొంత సాగుదారులుగా గుర్తించాలని, ఏజెన్సీ ప్రాంతంలో పేసా చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీరాజ్ చట్టం ని రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఏకలవ్య మోడల్ సెంట్రల్ స్కూల్స్ లలో 90% ఆదివాసి విద్యార్థినీ విద్యార్థులతోనే అడ్మిషన్స్ భర్తీ చేయాలని, ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో అందరికీ ఉచిత బోర్వెల్స్ కరెంట్ సబ్సిడీ కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని వినతి పత్రంద్వారా డిమాండ్ చేశారు. వినతి పత్రం స్వీకరించిన ఐటీడీఏ పి ఓ సానుకూలంగా స్పందించి ఇచ్చిన అర్జీలు అన్నింటిని తన పరిధిలో ఉన్నంత మేరకు పరిష్కరిస్తానని, ప్రభుత్వం ద్వారా అయ్యే పనులను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతి అధ్యక్షులు దాట్ల నాగేశ్వరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర కోశాధికారి కొరస వెంకటేశ్వర్లు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు, రాష్ట్ర కార్యదర్శి సవలం వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సత్యనారాయణ, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర జిల్లా నాయకులు సోయం మల్లుదొర కుంజసెనబాబు తూర్పం రవి వాగపోయిన శీను సనప గోవర్ధన్ బట్ట కనకరాజు పూనం రమణబాబు,రమేష్, చింత ఉపేందర్, కల్తి కోటయ్య, ఈసాల రవి దొర. మహిళా సంక్షేమ పరిషత్ నాయకురాలు బి .నాగమణి మడి ధనలక్ష్మి కొమరం లావణ్య, సుజాత సోవలం రమణ చంద్రమ్మ పూనెం నాగమణి కాసులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం

- ప్రారంభించిన ఎస్ కే అన్వర్, ఎం.ప్రసాద్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం న్ పీడీసీఎల్.స్.ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు , కన్వీనర్ కాముని ఉపేందర్,నాయకులు అన్వర్,కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్, ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్ , ఆర్గనైజషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి , బి.నాగేశ్వరరావు , ఈ.నరేష్ , ఎస్.కె రంజాన్ వలి, డి.రవికుమార్ , జి.నాగరాజు, అప్పిరెడ్డి , జానయ్య,ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు . ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్చార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్ , పాల్గొన్నారు . వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు, సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ , 1535 నాయకులు బి వివిఎస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి , ముడిక శ్రీనివాస్ , టీ ఆర్ వి కె ఎన్ జిల్లా అధ్యక్షులు.బి.ఉపేందర్ , 1104 వి.కిరీటా, చారి, నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు . ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచినారు. ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . కావున యాజమాన్యము , ప్రభుత్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది . ఈ డిమాండ్ ని నెరవేరని పక్షములు రాబోయే రోజులలో కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కృషి చెయ్యాలి...

- డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో రెండు అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలక మండలి ఎంపిక చేసుకోవడం అభినందించదగ్గ విషయమని రైతుల సంక్షేమం కోసం చైర్మన్ హనుమంతరావు నేతృత్వంలోని పాలకమండలి కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్, పలువురు సీనియర్ నాయకులు అన్నారు. ఖమ్మం మార్కెట్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ గా యరగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ గా తల్లాడ రమేష్, పాలకవర్గ సభ్యులు ఛార్జ్ తీసుకొన్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, కార్పొరేటర్ కమర్తపు మురళీ, బోజెడ్ల సత్యనారాయణ, రెంటాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి, దంపతులు

- పార్టీలోకి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎర్రుపాలెం సహకార సంఘం అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు బీ.ఆర్.యస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క గారి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూల్పూరి శ్రీనివాసరావు మరియు వారి సతీమణి స్వప్న గార్లకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క గారు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బలమైన క్యాడర్ కలిగిన నాయకులు మూల్పూరి శ్రీనివాసరావు తనదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తున్నాడు గడిచిన ఐదేళ్ల కాలం లో ఆయన కుటుంబం నుండి తన సతీమణి జమాలాపురం గ్రామ సర్పంచ్ గా అలానే వారి సోదరుడి సతీమణి జమాలాపురం గ్రామ ఎంపీటీసీ గా ఎన్నిక అయ్యారు. అలానే మూల్పూరి శ్రీనివాసరావు ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ గా ఎన్నికై అయ్యారు. మూల్పూరి శ్రీనివాసరావు వెంట పెద్ద ఎత్తున ఆయన అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

- నల్లబ్యాడ్జీలు బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన




**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డాడీకి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర 23 ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు దుమ్ముగూడెం మండల పరిధి ఆర్లగూడెం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ఉపాధ్యాయులు ముక్తకంఠంతో ఖండించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు టీపీటీఫ్ మండల అధ్యక్షులు కె .వేంకటేశ్వర్లు మండల ప్రధాన కార్యదర్శి బి.రవి టి పి టి ఎఫ్ కమిటీ కన్వీనర్ ఏ. రామచంద్ర ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.